సాక్షి బాపట్ల

ఆదివారం । 13 । జూలై । 2025



20న మహంకాళీ బోనాల ఉత్సవాలు

దుగ్గిరాల: కంఠంరాజు కొండూరులో గల మహంకాళీ అమ్మవారికి 20న బోనాల ఉత్సవాలు నిర్వహించనున్నారు. మంత్రులు నారా లోకేష్, ఎ.రామనారాయణరెడ్డి పాల్గొంటారు.



వెండి బిస్కెట్ల సమర్పణ

మోపిదేవి: స్థానిక శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి కందుకూరుకు చెంది న తాళం నితిన్‌కుమార్ కుటుంబ సభ్యులు 2.3 కిలోల వెండి బిస్కెట్లను శనివారం సమర్పించారు.



సర్టిఫికెట్ల పరిశీలన ప్రారంభం

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): ఏపీ ఈఏపీసెట్-2025(ఎంపీసీ స్ట్రీమ్) పరీక్షలో ర్యాంకులు పొందిన స్పెషల్ కేటగిరి అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ శనివారం ప్రారంభమైంది.

న్యూస్‌రీల్

పులిచింతలకు 20,077 క్యూసెక్కులు విడుదల



సత్రశాల (రెంటచింతల): సత్రశాల వద్ద కృష్ణా నదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టు రెండు యూనిట్ల నుంచి, రెండు క్రస్ట్‌గేట్ల ద్వారా మొత్తం 20,077 క్యూసెక్కులు దిగువనున్న పులిచింతల ప్రాజెక్ట్‌కు విడుదల చేస్తున్నట్లు ఏపీ జెన్‌కో ప్రాజెక్టు డ్యామ్ ఈఈ సుబ్రమణ్యం, ఏడీఈ ఎన్.జయశంకర్ శనివారం తెలిపారు. విద్యుత్ ప్రాజెక్టులోని రెండు యూనిట్ల ద్వారా 8,757 క్యూసెక్కులు దిగువనున్న పులిచింతలకు విడుదల చేసి 1.874 ఎంఎం విద్యుత్ ఉత్పత్తి నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు. టెయిల్‌పాండ్ ప్రాజెక్టు 2 క్రస్ట్‌గేట్ల ద్వారా 11,320 క్యూసెక్కులు వరద నీటిని దిగువనున్న పులిచింతల ప్రాజెక్ట్‌కు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. నీటిమట్టం ప్రాజెక్టు పూర్తి స్థాయి 75.50 మీటర్లకు నీరు చేరుకుందని, రిజర్వాయర్‌లో గరిష్ట స్థాయిలో 7.080 టీఎంసీలు నిల్వ ఉందని తెలిపారు.

గుంటూరు నగరపాలక సంస్థకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డ్

నెహ్రూనగర్ : కేంద్ర ప్రభుత్వం వివిధ కేటగిరీల్లో శనివారం ప్రకటించిన సర్వేక్షణ్ అవార్డుల్లో గుంటూరు నగరం స్థానం సాధించిందని నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛ సూపర్ లీగ్ సిటీస్ విభాగంలో విజయవాడ, గుంటూరు, తిరుపతి నగరాలు ఎంపిక అయ్యాయని పేర్కొన్నారు. ఇందులో 3 నుంచి 10 లక్షల జనాభా ఉన్న నగరాల్లో గుంటూరు నగరం స్థానం దక్కించుకుందని వెల్లడించారు. న్యూ ఢిల్లీలోని విద్యా భవన్‌లో ఈ నెల 17న రాష్ట్రపతి అవార్డులను అందిస్తారని, తనతో పాటు మేయర్ వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో జాతీయ స్థాయిలో నగరం నిలవడానికి కృషి చేసిన ప్రజారోగ్య సిబ్బంది, అధికారులు, ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘ కార్యవర్గం ఎన్నిక



గుంటూరు ఎడ్యుకేషన్: ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘ (జీటీఏ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎంఎం షరీఫ్, డి.యల్లమందరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాత గుంటూరులోని పులిపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన జీటీఏ ఉమ్మడి గుంటూరుజిల్లా సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కోశాధికారిగా రమాదేవి, అసోసియేట్ అధ్యక్షుడిగా ప్రభాకర్‌రెడ్డి, గౌరవాధ్యక్షుడిగా చలపతిరావు, పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏ.విజయకుమార్, సంయుక్త కార్యదర్శిగా పి. రమేష్‌బాబు, బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడిగా ఏ. దశరథ్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా ప్రశాంత్ బాబు నియమితులయ్యారు.

ఇసుక అక్రమ తవ్వకాలను సహించం

మంత్రి మనోహర్



కొల్లిపర: ఇసుక అక్రమ తవ్వకాలను సహించేది లేదని, సొంత పార్టీ వాళ్లయినా అక్రమానికి పాల్పడితే చర్యలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. కృష్ణానది నుంచి ఇసుక తరలింపులో అక్రమాలు జరుగుతున్నాయని ఆయన దృష్టికి రావడంతో శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ప్రారంభంలో ఇసుక నిల్వ.. ప్రస్తుతం అనే అంశాలపై రేపటిలోగా తనకు నివేదికను అందించాలని ఆదేశించారు. నదిలో అర్ధరాత్రి మిషన్లతో తవ్వకాలు జరుగుతున్నారని తనకి సమాచారం వచ్చిందని, దీనిపై సమాధానం చెప్పాలని రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులను ఆయన ప్రశ్నించారు. సరైన సమాధానం చెప్పకపోయేసరికి వారిపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ తవ్వకాలు విషయం తేలే వరకు డంపింగ్ యార్డ్ నుంచి ఇసుకను తరలించవద్దని అధికారులను ఆదేశించారు.

ఉపాధిలో అక్రమాలు

- కుప్పలు తెప్పలుగా ఫేక్ మస్టర్లు
- పనులు చేయకుండానే బిల్లులు
- వేసవిలో కాలువ పూడికతీత పనులంటూ రికార్డులు
- ఆ తర్వాత కృష్ణా, సాగర్ కాలువలకు నీళ్లు
- పనుల తనిఖీలు ఉండవు, అవినీతి బయటకురాదు
- షాట్ సోషల్ ఆడిట్‌కు డోంట్ కేర్
- ఏపీడీ విచారణాస్త్రంతో అక్రమాలకు దన్ను
- పట్టించుకోని ఉన్నతాధికారులు

పనులు లేని సమయంలో పేదలకు పని కల్పించి ఆర్థికంగా ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులోకి తెచ్చింది. అయితే కొంతమంది పెద్దలు, అవినీతి అధికారులు కలసి తమకు ఉపాధిగా మార్చుకున్నారు. మైనర్ల పేరుతో జాబ్ కార్డులు సృష్టించి ఉపాధి సొమ్మును స్వాహా చేస్తున్నారు. దీంతో వాస్తవంగా ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న పేదలు ఆకలితో అలమటిస్తున్నారు.



ఉపాధిలో పేక్ మస్టర్లు



నామమాత్రపు కూలీలతో ఉపాధి పనులు



మైనారిటి తీరని వారి పేర్ల మీద సృష్టించిన జాబ్ కార్డులు

సాక్షి ప్రతినిధి, బాపట్ల: నగరం మండలం అద్దంకివారిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని వీరాస్వామి పిల్లలు రేష్మా 13 సంవత్సరాలు (8వ తరగతి,) హారిక 11 సంవత్సరాలు (7వ తరగతి) గూడవల్లి భారతి పాఠశాలలో చదువుతున్నారు. వీరిలో రేష్మాకు 22 సంవత్సరాలు(జాబ్‌కార్డు నంబర్ 100075), భారతికి 21 సంవత్సరాలు (జాబ్ కార్డు నంబర్ 100076) వయస్సు వేసి జాబ్‌కార్డులు పుట్టించి మైనర్లుగా ఉన్న వారిపేరున పోస్టాఫీసులో ఖాతాలు తెరిచి కాలువ పనులు చేసినట్లు నగదును ఖాతాలకు మళ్లించారు. వీరాస్వామి తమ్ముడు కిషోర్ కుమార్తె లక్ష్మి మైనర్‌కాగా ఆమెకు 21 సంవత్సరాల వయస్సు చూపించి(జాబ్‌కార్డు నంబర్ 100079) పేరున అదే పోస్టాఫీసులో ఖాతా తెరిచి పనులు చేసినట్లు డబ్బులు డ్రా చేశారు. చరణ్ (జాబ్‌కార్డు నంబర్ 100071)అనే వ్యక్తి హైదరాబాద్‌లో ప్రైవేటు ఉద్యోగి కాగా ఇక్కడ జాబ్‌కార్డు పుట్టించి నెల రోజులపాటు ఆయన ఖాతాలోకి డబ్బులు మళ్లించారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఒక్క నగరం మండలంలోనే కాదు జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీలో ఫేక్ మస్టర్ల జాబితా చాంతాడంత. పచ్చనేతలు, సీనియర్ మేట్లు కలిసి ఉపాధిలో అక్రమాలకు తెగబడగా డ్వామా అధికారులు వాటాలు పుచ్చుకొని వారి అవినీతికి వెన్నుదన్నుగా నిలవడం జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

పచ్చ నేతలకు ఉపాధిగా మారింది..

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని జిల్లాలో పచ్చపార్టీ నేతలు అక్రమాలకు అడ్డాగా మార్చారు. పనులు చేసిన పేదలకు సరైన కూలీ కల్పించాల్సిన ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ఆ సంగతి గాలికి వదలి పనికి హాజరుకాని వారిని పనులకు వచ్చినట్లు మస్టర్‌లో చూపించి డబ్బులు కొట్టేస్తున్నారు. చేసిన పని మేరకు కొలతలు చూసి డబ్బులు ఇస్తే వాస్తవంగా పనిచేసిన కూలీలకు గిట్టుబాటు లభిస్తుంది. కానీ ఫేక్‌మస్టర్లకు డబ్బులు షేర్ చేస్తుండడంతో నిజంగా పనిచేసిన పేదలు నామమాత్రపు కూలీతో సరిపెట్టుకోవాల్సి వస్తోంది.

అక్రమాలలో వాటాలు

ఫేక్ మస్టర్ల పేరుతో కొట్టేస్తున్న డబ్బులను ఫీల్డ్ అసిస్టెంట్లు తనకు ఉద్యోగం ఇచ్చిన పచ్చనేతతోపాటు డ్వామా అధికారులకు వాటాలు పంచుతున్నారు. వాస్తవానికి ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించి కొత్త వారిని నియమించుకోవాలంటే గ్రామ పంచాయతీ తీర్మానం అవసరం. జిల్లాలోని చాలా పంచాయతీల్లో వైఎస్సార్ సీపీకి చెందిన సర్పంచ్‌లు ఉండటంతో పచ్చనేతలు ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించి సీనియర్ మేట్ల పేరుతో కొత్తవారిని నియమించుకున్నారు. ఇందుకోసం ఒక్కరి వద్ద రూ.రెండు లక్షల వరకూ వసూలు చేశారు. ఉపాధి పనుల్లో వాటాలు పంచాలని ఒప్పందాలు చేసుకున్నారు. ఈ మేరకు ఫేక్ మస్టర్ల డబ్బుల్లో సగం డబ్బులు స్థానిక పచ్చనేతకు చెల్లిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు మిగిలిన మొత్తంలో టెక్నికల్ అసిస్టెంట్, ఏపీవోలతోపాటు డ్వామా జిల్లా అధికారికి వాటాలు పంచుతున్నారు. షాట్ నిర్వహిస్తున్న సోషల్ ఆడిట్‌లో అక్రమాలు వెలుగు చూస్తున్నా ఫీల్డ్ అసిస్టెంట్లు ఇచ్చే డబ్బులకు కక్కుర్తి పడి డ్వామా అధికారులు ఏపీడీ విచారణ అస్త్రాన్ని ప్రయోగించి అక్రమాలను కప్పిపుచ్చుతున్నట్లు ఆ శాఖ వర్గాల్లోనే ప్రచారం సాగుతోంది. ఇందుకోసం ఒక్కొక్క సోషల్ ఆడిట్‌కు జిల్లా అధికారులు రూ.లక్షకు తగ్గకుండా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

సాగునీటి కాలువల్లో అవినీతి పూడిక

వేసవిలో రూ.కోట్లాది నిధులతో ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి. ప్రధానంగా కృష్ణా, నాగార్జునసాగర్ కాలువల పరిధిలో ఇటీవల పూడికతీత పనులు చేసినట్లు హడావుడి చేశారు. మరోవైపు కాలువలకు నీటి విడుదల మొదలైంది. ఏడాది తర్వాత జరిగే సోషల్ ఆడిట్ నాటికి కాలువ పూడికతీత పనులు జరిగినట్లు ఎటువంటి ఆధారాలు కనిపించవు. ఇదే అవకాశంగా పచ్చనేతలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, డ్వామా అధికారులు కలిసి ఆధునికీకరణ పనుల పేరుతో కోట్లాది రూపాయల నిధులు బొక్కినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై విచారణ జరిపితే అక్రమాలు వెలుగుచూసే అవకాశముంది.

నిరుత్సాహ పడకండి పొగాకు కొనుగోలు చేస్తాం

కలెక్టర్ జె.వెంకట మురళి



బాపట్ల: బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోళ్లను మరింత వేగవంతం చేసేందుకు బాపట్ల జిల్లా యంత్రాంగం పలు కీలక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులతో శనివారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎలాంటి నిరాశకు లోనుకావద్దని ప్రభుత్వం రైతు పక్షంలో నిలిచి ప్రతి రైతు పండించిన పొగాకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పారు. రైతులు అపోహలకు లోను కాదదని, సరైన సమాచారం కోసం మండల, జిల్లాస్థాయి అధికారులను సంప్రదించాలని సూచించారు.

18 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఇప్పటివరకు జిల్లాలో ఆరు కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. జూలై 14న మరో మూడు కేంద్రాలు చిన్నగంజాం, మార్టూరు, అడుసువల్లిలోను, జూలై 16న సంతమాగులూరు, తమ్మవరంలో మొత్తం ఐదు నూతన కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. వచ్చే వారంలోనే మరో ఏడు కేంద్రాలను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 18 కేంద్రాలు అందుబాటులోకి వస్తే రోజుకు సగటున 600 టన్నుల పొగాకు కొనుగోలు చేయనున్నట్లు చెప్పారు. జూలై 16న ప్రైవేట్ బయర్లతో కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకు స్టాక్‌కు ఆడిట్ విధానాన్ని అమలు చేయనున్నారు. రైతుల వద్ద నుంచి ప్రైవేట్ వ్యక్తులు కొనుగోలు చేసి ప్రభుత్వానికి విక్రయిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. మార్క్‌ఫెడ్ డీఎం కరుణ శ్రీ, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ, మార్కెటింగ్ శాఖ ఏడీ రమేష్, ఆర్డీఓలు గ్లోరియా, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఫిరాయింపుదారులకే పగ్గాలు



చీరాల మున్సిపల్ కార్యాలయం

- పక్క పార్టీ నుంచి వచ్చినవారికి గ్రీన్ కార్పెట్
- పార్టీ సింబల్‌పై గెలిచిన కౌన్సిలర్‌కు దక్కని గౌరవం
- చీరాల టీడీపీలో వింత పోకడలు
- 16న మున్సిపల్ చైర్మన్ ఎన్నిక

చీరాల: 'పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలను ఎప్పుడూ గుర్తుంచుకుంటుందని.. పక్క పార్టీలో నుంచి టీడీపీలోకి వచ్చిన వారి కంటే పార్టీనే నమ్ముకున్న వారికి న్యాయం చేస్తాం' అంటూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు పార్టీ నాయకులను ఉద్దేశించి మాట్లాడిన మాటలు. అయితే ఇవన్నీ మాటలకే పరిమితమయ్యాయి. చెప్పేదొకటి.. చేసేదొకటి.. అనే తీరున చీరాల నియోజకవర్గంలో టీడీపీ వ్యవహార శైలి ఉంది. పార్టీ అధినేత చెప్పిన మాటలనే పెడచెవిన పెట్టి పక్క పార్టీలో నుంచి టీడీపీలో చేరిన వారికే ప్రాధాన్యం ఇవ్వడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

టీడీపీ కౌన్సిలర్‌కు దక్కని గౌరవం

పార్టీనే నమ్ముకుని కష్టాలు పడి పార్టీ కోసం కృషి చేసిన నాయకులు, కార్యకర్తలు ప్రస్తుతం దూరంగా ఉంటున్నారు. పార్టీ జెండాను భుజాన వేసుకుని పనిచేసిన వారిలో కొంత మంది మౌనం పాటిస్తున్నారు. అయితే పార్టీని నమ్ముకున్న వారికి మాత్రం సరైన గౌరవం లభించడం లేదు. చీరాల మున్సిపాలిటీలో టీడీపీ సింబల్‌పై గెలిచిన ఏకైక కౌన్సిలర్ కె.యానాదిరావు. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ సింబల్‌పై పోటీ చేసేందుకు ఎంతో మంది పోటీపడ్డారు. అయితే టీడీపీ తరఫున ఆయన 3వ వార్డులో పోటీ చేసి గెలుపొందారు. అనూహ్యంగా కొన్ని వార్డుల్లో పోటీ చేసిన టీడీపీ అన్నింటా ఓడినా మూడో వార్డు మాత్రం గెలుచుకున్నారు. టీడీపీ అధినేత చెప్పిన విధంగా పార్టీ తరుపున గెలిచిన కౌన్సిలర్‌కు సరైన గౌరవం ఇవ్వాల్సి ఉండగా ఇటీవల టీడీపీలో చేరిన వారికే అవకాశాలు మెండుగా ఉన్నట్లు కనిపిస్తున్నాయి. కూటమి అధిష్టానం కూడా పార్టీ తరపున గెలిచిన వారికే ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యేకు సూచించినట్లు సమాచారం. అందుకు విరుద్ధంగా పార్టీ ఫిరాయించి కూటమికి మద్దతు పలికిన వారే హవా చూపిస్తున్నారు.

పార్టీ ఫిరాయింపుదారులదే పైచేయి

చీరాల మున్సిపాలిటీ ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఎక్కువ సంఖ్యలో గెలిచి మెజార్టీ ఎక్కువగా ఉండడంతో వైఎస్సార్‌సీపీనే చైర్మన్ పీఠం కైవసం చేసుకుంది. గత ఏడాది జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఓటమి పాలవడంతో అప్పటి వరకు పార్టీలో ఉన్న కౌన్సిలర్లు కూటమికి మద్దతు పలికారు. ప్రస్తుతం కూటమిలో వెళ్లిన కౌన్సిలర్లదే హవా నడుస్తోంది. అప్పటి వరకు వెన్నంటే నడిచిన వారంతా కూటమి చెంతకు చేరి చైర్మన్ జంజనం శ్రీనివాసరావును ఎలాగైనా చైర్మన్ పీఠం నుంచి దించేందుకు కౌన్సిలర్లు అందరూ కూటమి కట్టారు. కౌన్సిలర్ల పదవీకాలం ఎనిమిది నెలలు మాత్రమే ఉండగా ఎమ్మెల్యేపై కౌన్సిలర్లు ఒత్తిడి తీసుకువచ్చి అవిశ్వాస తీర్మానం చేయించారు.

చైర్మన్ పీఠంపై పలువురు కౌన్సిలర్లు మొగ్గు

చైర్మన్ కుర్చీ కోసం పలువురు కౌన్సిలర్లు పోటీ పడుతున్నారు. పోటీపడుతున్న వారందరూ మొన్నటి వరకు వైఎస్సార్ సీపీలో ఉన్నవారే. టీడీపీ తరఫున గెలిచిన ఏకైక కౌన్సిలర్ కె.యానాదిరావును కాకుండా వైఎస్సార్‌సీపీని వీడి కూటమికి మద్దతు పలికిన కౌన్సిలర్లే చైర్మన్ సీటు దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎనిమిది నెలల పదవీకాలం మాత్రమే ఉన్నా అవిశ్వాసం పెట్టించి తిరిగి చైర్మన్‌గా కొత్తవారిని ప్రకటించేందుకు కూటమికి మద్దతు తెలిపిన కౌన్సిలర్లు ఉవ్విళ్లూరుతున్నారు. చైర్మన్ పీఠం కోసం క్యాంపు రాజకీయాలు.. ప్రలోభాలు.. టూర్లు అంటూ కౌన్సిలర్లను కొద్ది రోజులపాటు తిప్పారు. అయితే రేసులో ఉన్న వారంతా మిగిలిన కౌన్సిలర్లను తమకు మద్దతుగా ఓటు వేస్తారా అనేది ఆశావహుల శక్తిసామర్థ్యాలపై ఆధారపడి ఉంది. మే14న అవిశ్వాసం జరగగా అప్పటి నుంచి నేటి వరకు ప్రజా సమస్యలపై గళమెత్తేందుకు కౌన్సిల్ సమావేశాలను నిర్వహించలేదు. ఈనెల 16న మున్సిపల్ చైర్మన్ ఎన్నిక నిర్వహిస్తున్నట్లు ప్రకటన రాగా చైర్మన్ ఎన్నిక ఏకగ్రీవం అవుతుందా... ఓటింగ్ నిర్వహిస్తారా అనేది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఆశావహుల ఆశలు ఫలిస్తాయా.. ఫెయిల్ అవుతాయానేది సందిగ్ధంలో ఉంది.

ప్రజల ప్రాణాలతో చెలగాటం

- గ్రానైట్ ఎగుమతి లారీలు, టిప్పర్లకు అనుభవం లేని డ్రైవర్ల నియామకం
- తరచూ ప్రమాదాలు
- భయాందోళనలో ప్రజలు
- బల్లికురవ, సంతమాగులూరు, అద్దంకి మండలాల్లో 860 పైగా లారీలు, టిప్పర్లు



బల్లికురవ-అద్దంకి రోడ్డులో భారీ లోడుతో వెళుతున్న వాహనాలు

బల్లికురవ: గ్రానైట్ లారీలు ప్రజలను హడలెత్తిస్తున్నాయి. మితిమీరిన వేగం, అనుభవలేమితో ఎక్కడ ఎప్పుడు ఎలా ఢీ కొడతారోనని వాహన చోదకులు, పాదచారులు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ప్రయాణాలు సాగిస్తున్నారు. బల్లికురవ సమీపంలోని ఈర్లకొండ, సంతమాగులూరు మండలంలోని గురిజేపల్లి, కొండల నుంచి స్టీల్‌గ్రే, బ్లాక్ పెరల్ గ్రానైట్ క్వారీలున్నాయి. రెండు మండలాల్లో విస్తరించి ఉన్న ఈ ఖనిజానికి అనుబంధంగా సుమారు వెయ్యి పైగా పరిశ్రమలు ఉంటాయి. గ్రానైట్ మీటరు, ముడిరాళ్లు, వృథా మెటీరియల్, పలకల వంటి ఎగుమతులను మార్టూరు, గుళ్లపల్లి, కృష్ణపట్నం పోర్టు, అనంతపురం, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ పట్టణాలకు నిత్యం 500 పైగా లారీల ద్వారా ఎగుమతులు చేస్తుంటారు.



విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టటంతో ధ్వంసమైన లారీ ముందు భాగం

లైసెన్స్ లేకుండానే..

సాధారణ లారీల కంటే గ్రానైట్ లోడు విపరీతమైన బరువుతో ఉంటాయి. 90 టన్నుల నుంచి 150 టన్నుల వరకు లోడు చేసే లారీలను ఎంతో అనుభవం ఉన్న డ్రైవర్లు మాత్రమే నడపగలరు. కానీ లారీల యజమానులు దారుణంగా ప్రవర్తిస్తున్నారు. బల్లికురవ, మార్టూరు రోడ్డులో ఆటోలు నడిపే వారు, పొలాల్లో ట్రాక్టర్లతో దుక్కులు దున్నే వారిని లారీ డ్రైవర్లుగా నియమిస్తున్నారు. కనీసం లైసెన్స్ అంటే ఏమిటో కూడా తెలియని వారు అధికంగా ఉన్నారు. హెవీ డ్రైవింగ్ లైసెన్స్ అనుభవం ఉన్న డ్రైవర్లను రెండు మండలాల్లో వేళ్ల మీద లెక్కించవచ్చు. అందుకే ప్రభుత్వానికి చెల్లించాల్సిన ట్యాక్స్‌లు, ఇన్సూరెన్స్‌లు చెల్లించకుండానే లైసెన్స్ మామూళ్లతో అనుభవంలేని డ్రైవర్లతో నెట్టుకొస్తున్నారు.

ఎటు చూసినా ధ్వంసం

ఇటీవల బల్లికురవ, ఈర్లకొండ క్వారీలనుంచి రాళ్లు ఎగుమతి చేసే లారీ డ్రైవర్ సాయంత్రం 4 గంటల సమయంలో బల్లికురవ వస్తూ వల్లాపల్లి-అంబడిపూడి గ్రామాల మధ్య మార్జిన్‌లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఢీకొట్టాడు. అయితే ఆ సమయంలో విద్యుత్ సరఫరా లేకపోవటం వల్ల పెను ప్రమాదం తప్పింది. వల్లాపల్లి సబ్‌స్టేషన్ నుంచి అంబడిపూడి, గుంటుపల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరా నిచ్చే మెయిన్ లైన్ కావటంతో ఆశాఖ అధికారులు హుటాహుటిన ఘటనా ప్రదేశానికి చేరి కొత్త విద్యుత్ పోల్ ఏర్పాటుతోపాటు తెగిన సప్లయ్ వైర్లు సరిచేసేందుకు 4 గంటలపాటు శ్రమించారు.

తరచూ ప్రమాదాలు

చెన్నుపల్లి అనంతవరం రోడ్డులో మల్లాయపాలెం-వేమవరం గ్రామాల మధ్య ఇటీవల అనంతపురం జిల్లా గుత్తి ప్రాంతానికి చెందిన మేకల నాగార్జున గ్రానైట్ పరిశ్రమలో పనిచేస్తూ భోజనానికి పల్సర్ బైకుపై వెళ్తుండగా మలుపులో ఎదురుగా లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైకు, లారీ కింద పడి నుజ్జునుజ్జు అయింది. నాగార్జున త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయటపడి గాయాలపాలై వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. నూతనంగా జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా మట్టి తరలించే టిప్పర్లు సుమారు 360 పైచిలుకు తిరుగుతున్నాయి. ఇవి మితిమీరిన వేగంతో వెళ్తూ గ్రానైట్ లారీలు, టిప్పర్లు వేగానికి వాహనచోదకులు రోడ్లపై ప్రయాణం చేయాలంటేనే భయాందోళన చెందుతున్నారు. ఒడరేవు చీరాల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేలో భాగంగా మట్టి తరలించే టిప్పర్లు డ్రైవర్ నిర్లక్ష్యపు డ్రైవింగ్‌లకు పర్చూరు, అన్నంబొట్లవారిపాలెం ప్రాంతాల్లో నలుగురు బలయ్యారు.

లైసెన్స్ ఉన్న డ్రైవర్లను నియమించుకోండి



గ్రానైట్ రాళ్లు తరలించే లారీలకు అనుభవంతోపాటు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వారినే డ్రైవర్లుగా నియమించుకోవాలి. అప్పుడే సురక్షితంగా గమ్యం చేరటంతోపాటు ప్రమాదాలకు చెక్ పెట్టవచ్చు.

– వై.నాగరాజు, ఎస్‌ఐ

తనిఖీలు ఎక్కడ?

గతేడాది కాలంలో బ్రేక్ ఇన్‌స్పెక్టర్లు కేసులు నమోదు చేసిన ఘటనలే లేవు. గత ప్రభుత్వ హయాంలో బల్లికురవ, సంతమాగులూరు, అద్దంకి మండలాల్లో విస్తృత తనిఖీలతో డ్రైవర్ లైసెన్స్‌లేని వారికి ట్యాక్స్‌లు చెల్లించని, ధ్రువీకరణ పత్రాలు లేనివారికి అపరాధ రుసుంతో కేసులు నమోదుతో అప్పట్లో లారీ యజమానులు హెవీ లైసెన్స్ ఉన్న వారిని డ్రైవర్లుగా నియమించుకున్నారు. అనుభవం లేని డ్రైవర్లను నియమించుకోవటం వల్ల తరచూ ప్రమాదాలతోపాటు రాళ్లు దొర్లి రోడ్లపై పడుతున్న ఘటనలు అనేకం ఉన్నాయి.

రేపటి నుంచి కార్మెల్ మాత ఉత్సవాలు

- పెద్దఎత్తున భక్తుల రాక
- ఏర్పాట్లు పూర్తి

ఫిరంగిపురం: స్థానిక కార్మెల్‌కొండపై కొలువైఉన్న కార్మెల్‌మాత ఉత్సవాలు ఈనెల 14,15,16 తేదీల్లో నిర్వహించనున్నట్లు బాలఏసు దేవాలయ విచారణ గురువులు మాలపాటి ఫాతిమా మర్రెడ్డి శనివా రం తెలిపారు. ఉత్సవాలకు గుంటూరు జిల్లా మేత్రాసన గురువులు చిన్నాబత్తిని భాగ్యయ్య హాజరై, సమష్టి దివ్య పూజాబలి పూజల్లో పాల్గొంటారని చెప్పారు.

- 14న ఉదయం 5.30 గంటలకు బాలఏసు దేవాలయంలో దివ్యపూజాబలి నిర్వహిస్తామన్నారు. సాయంత్రం కొండ వద్ద ఫాదర్లు వై.అంథోనిరాజు, పి.జోజిరాజుల ఆధ్వ ర్యంలో దివ్య పూజాబలి కార్యక్రమాలు ఉంటాయి.
- 15న ఉదయం 8 గంటలకు, 12 గంటలకు ఫాదర్లు ఫాతిమా మర్రెడ్డి, బి.మరియ పవన్ కుమార్ ఆధ్వర్యంలో కొండపై దివ్య పూజాబలి ఉంటుంది. మధ్యాహ్నం సెయింట్‌పాల్స్ హైస్కూల్‌లో అన్నదానం, సాయంత్రం 5గంటలకు దివ్య సత్ప్రసాద ప్రదక్షిణ, ఆరాధన ఉంటుంది. దివ్య సత్ప్రసాదం, కార్మెల్‌మాత స్వరూపంతో బాల ఏసు దేవాలయం నుంచి కార్మెల్ మాత కొండ వరకు ప్రదక్షిణ నిర్వహిస్తారు. అఖండ జపమాలను మరియ దళ సభ్యులు పఠిస్తారు.
- 16న ఉదయం 6 గంటలకు దివ్య పూజాబలి పూజలు, అనంతరం తేరు ప్రదక్షిణ ఉంటుంది. భక్తులు పెద్ద ఎత్తున హాజరుకానున్నారు.

పర్యాటక కేంద్రంగా పెనుమూడి రేవు



పెనుమూడి రేవు ప్రాంతం

- అభివృద్ధికి అనువుగా పెనుమూడి
- నది మధ్యలో సహజ సిద్ధంగా ఏర్పడ్డ దీవులు
- బోటు షికారుకు అనువైన ప్రాంతం
- సినిమా షూటింగ్‌లకు తగిన రమణీయ దృశ్యాలు

SUNDAY SPECIAL



నది విహారం

రేపల్లె: కృష్ణమ్మ పరవళ్లను తాకుతూ వీచే చల్లటి గాలులు... చూపరులను ఆకర్షణీయంగా కనువిందు చేసే సహజ సిద్ధ దీవులు... దీవులలో పక్షుల కిలకిల రాగాలు.... నదిలో విహరించటానికి నావలు... కాసేపు ఆనందంగా గడిపేందుకు ప్రకృతి అందాలను సంతరించుకున్న ప్రాంతమే పెనుమూడి. ఈ రేవు ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా ఏర్పాటు చేస్తే ప్రభుత్వ ఆదాయంతోపాటు తీర ప్రాంతంలో పర్యాటక కేంద్రంగా వెలుగొందుతుంది.

సహజ సిద్ధంగా దీవులు

పెనుమూడి ప్రాంతంలో కృష్ణానది మధ్యలో సహజసిద్ధంగా ఏర్పడ్డ దీవులు మరింత అందాలను సంతరించుకున్నాయి. కృష్ణమ్మ కృష్ణా జిల్లా హంసలదీవి వద్ద బంగాళాఖాతంలో కలుస్తుంది. హంసలదీవిలో కలిసే ముందర కృష్ణా జిల్లా పులిగడ్డ–బాపట్ల జిల్లా పెనుమూడి మధ్యలో మూడు పాయలుగా చీలి ప్రవహిస్తుంది. ఈ పాయల మధ్యలో సహజ సిద్ధంగా ఉన్న దీవులు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటాయి.

బోటు షికారుకు అనుకూలం

పెనుమూడి రేవులో బోటు షికారుకు అనువైన ప్రాంతంగా ఉంది. పెనుమూడి రేవుకు 20 కిలోమీటర్ల దూరంలో సముద్రం ఉండటంతో ఆటుపోట్ల ప్రభావంతో ఈ ప్రాంతంలో నీటి పరిమాణం ఏమాత్రం తగ్గుదల ఉండదు. సెలవుల సమయంలో పలు ప్రాంతాల నుంచి వర్యాటకులు ఆ ప్రాంతానికి వచ్చి సాధారణ పడవలు మాట్లాడుకుని సరదాగా తూర్పువైపున ఉన్న దీవిలోకి వెళ్లటంతోపాటు నదిలో ప్రయాణించి సరదాగా గడుపుతూ ఉంటారు. ఆప్రాంతంలో బోటింగ్ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఈ ప్రాంతం సినిమా షూటింగ్‌లకు అనువైనదిగా ఉంది. గతంలో చిత్రీకరణలు జరిగాయి. గతంలో జయ జానకీ నాయక సినిమాలో ఒక సన్నివేశం వారధిపై చిత్రీకరించారు. సినీ నటుడు అలీ నటించిన పందుగాడు ఫొటో స్టూడియో సినిమాలోని పలు సన్నివేశాలను పెనుమూడి రేవుతోపాటు దీవులలో చిత్రీకరించారు. డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జీవిత చరిత్రపై తీసిన సినిమాతోపాటు పలు టెలీఫిలిమ్‌ల షూటింగ్‌లు జరిగాయి.

టూరిజంపై దృష్టి సారించాలి

పెనుమూడి రేవును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ఏపీ టూరిజం శాఖ దృష్టి సారించాలని తీరప్రాంత ప్రజలు కోరుతున్నారు. ఆ దిశగా నియోజకవర్గ ప్రజాప్రతినిధులు ఆ దిశగా అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆ ప్రాంతం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందితే ఎంతో మందికి ఉపాధి కలగటంతోపాటు ప్రభుత్వానికి ఆదాయం కూడా సమకూరుతుంది.

బాబూ.. కృష్ణా కరకట్టకేదీ రక్షణ?

హామీలివ్వడం.. ఆపై వాటి ఊసే ఎత్తకపోవడం సీఎం చంద్రబాబుకు అలవాటుగా మారింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కృష్ణా కరకట్ట బలోపేతానికి చర్యలు తీసుకుంటామని వాగ్దానం చేశారు. కానీ, ప్రభుత్వం ఏర్పాటై ఏడాది గడిచినా అతీగతీ లేదు. వానాకాలం వస్తున్న నేపథ్యంలో మళ్లీ ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందోనని తీరప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమని భయపడుతున్నారు. ఇకనైనా ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతున్నారు.

- పలుచోట్ల బలహీనంగా నది కరకట్ట
- వందల సంఖ్యలో అక్రమంగా పైపులైన్లు
- పటిష్టం చేస్తామని ఎన్నికల్లో చంద్రబాబు హామీ
- ఏడాది గడిచినా ఆ ఊసే ఎత్తని సీఎం
- ఇకనైనా చర్యలు తీసుకోవాలంటున్న తీర ప్రాంత ప్రజలు



2009లో ఓలేరు వద్ద కరకట్టకు పడిన గండి (ఫైల్)



మైనేని వారి పాలెం వద్ద బ్యాంక్ కెనాల్ నుంచి ఆక్వా చెరువులకు ఏర్పాటు చేసిన పైపులైన్

రేపల్లె: కృష్ణా నదీ తీరానికి రక్షణ కవచంగా నిలవాల్సిన కరకట్ట భద్రతా లోపాలతో ప్రజలను భయపెడుతోంది. పలు చోట్ల బలహీనంగా మారడం, అక్రమ పైపులైన్ల ఏర్పాటు, అధికారుల నిర్లక్ష్యం, పాలకుల హామీలను మర్చిపోవటం కలిసి ప్రజలకు ఆందోళన మిగిల్చాయి. ఓలేరు నుంచి లంకెవాని దిబ్బ వరకు 35 కిలోమీటర్ల మేర కరకట్ట పలుచోట్ల బలహీనంగా ఉంది. వరదల కాలం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కనీసం చర్యలు చేపట్టకపోవడంతో తీర ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కరకట్టను పటిష్టం చేస్తామని గత ఎన్నికలకు ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ నేటికీ కార్యరూపం దాల్చలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా కరకట్ట పటిష్టతకు చర్యలు చేపట్టకపోవడంతో తీర ప్రాంత వాసులు పెదవి విరుస్తున్నారు.

పైప్‌లైన్‌లతోనే పొంచి ఉన్న ప్రమాదం

నిబంధనల ప్రకారం కరకట్టకు 500 మీటర్ల దూరంలోపు ఎటువంటి చెరువుల తవ్వకాలు జరపకూడదు. పెనుమూడి నుంచి లంకెవానిదిబ్బ వరకు కరకట్టకు ఆనుకొని సుమారు రెండు వేల ఎకరాలకుపైగా భూములను చెరువులుగా తవ్వి పలువురు ఆక్వా సాగు చేస్తున్నారు. వాటికి నీరు అందించడానికి పక్కనే ఉన్న బ్యాంక్ కెనాల్ నుంచి కరకట్టను తవ్వి అక్రమంగా పైపులు ఏర్పాటు చేశారు. దీనివల్ల కరకట్ట బలహీనపడి భద్రత ప్రశ్నార్థకంగా మారింది. గతంలో ఓలేరు వద్ద గండి పడిన సందర్భంలో లీకేజీ వద్ద నుంచే కరకట్ట కోతకు గురై కృష్ణమ్మ రేపల్లె పట్టణాన్ని ముంచెత్తింది. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రూ.222 కోట్లతో అభివృద్ధి చేసిన వైఎస్సార్

వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో విజయవాడ నుంచి లంకెవాని దిబ్బ వరకు కరకట్ట అభివృద్ధితోపాటు రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రూ.222 కోట్లు కేటాయించి, పనులు చేయించారు. ఈ పనులే నేటి వరకు రక్షణ కవచంలా కాపాడుతున్నాయి.

ప్రభుత్వానికి నివేదిక పంపాం

ఓలేరు నుంచి లంకెవానిదిబ్బ వరకు కరకట్ట పటిష్టతకు సర్వే నిర్వహించాం. అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి నివేదించాం. నిధులు మంజూరైన వెంటనే పనులను ప్రారంభిస్తాం. కరకట్టకు ఏర్పాటు చేసిన అక్రమ పైప్‌లైన్లను గుర్తించి యజమానులకు నోటీసులు జారీ చేశాం.

– నాగేశ్వర నాయక్, కరకట్ట పర్యవేక్షణ అధికారి

గత ఏడాది తప్పిన ముప్పు

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 2024 అక్టోబర్ 2న ఉగ్రరూపం దాల్చుతూ నది ప్రవహించింది. 11.38 లక్షల క్యూసెక్కులతో కడలి వైపు పరుగులు తీసింది. ఆ సమయంలో కరకట్ట పైనుంచి తాకి ప్రవహించింది. పలు ప్రదేశాలలో కట్ట బలహీనపడి నీటి లీకులు వచ్చాయి.

- రేపల్లె మండలం మైనేనివారిపాలెం వద్ద అప్రమత్తమైన ప్రజలు అధికారులతో కలిసి ఇసుక బస్తాలు, బంకమట్టితో కరకట్టను పటిష్టం చేశారు. కనగాలవారి పాలెం, పిరాట్లంక, రాజుకాల్వ ప్రాంతాలలో బలహీనంగా ఉన్న కరకట్టను పటిష్ట పరిచారు.
- రేపల్లె మండలం రావి అనంతవరం సమీపంలో కరకట్ట పలుచోట్ల బలహీనపడి లీకులు రావటంతో అధికారులు, ఆయా గ్రామాల ప్రజలు ఇసుక బస్తాలు సాయంతో తాత్కాలికంగా బలోపేతం చేశారు.



పెనుమూడి వద్ద కృష్ణానది పక్కనే ఉన్న ఆక్వా చెరువులు

యువకుడి ఆత్మహత్య

కొల్లిపర: వడ్డీ వ్యాపారి వేధింపులతో యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన మండల పరిధిలోని తూములూరులో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. మండల పరిధిలోని తూములూరు గ్రామానికి చెందిన పెరికల దుర్గాప్రసాద్ (35) గ్రామానికి చెందిన వడ్డీ వ్యాపారి వద్ద కొంత సొమ్ము తీసుకున్నాడు. ఈ క్రమంలో వడ్డీ చెల్లించకపోవడంతో వ్యాపారి అతన్ని దూషించడంతో మనస్తాపానికి గురై పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే వైద్యశాలకు తరలించారు. అక్కడే చికిత్స పొందుతూ దుర్గాప్రసాద్ మృతి చెందాడు.

ప్రమాదవశాత్తు సివిల్ ఇంజినీర్ మృతి



గుత్తి ఉమా మహేశ్ (ఫైల్)

నవీపేట: తెలంగాణలోని నిజామాబాద్ జిల్లా నవీపేట మండలంలోని కోస్లీ గ్రామ సమీపంలోని చెరువులో పడి ప్రైవేట్ సివిల్ ఇంజినీర్ గుత్తి ఉమా గణేశ్(30) మృతి చెందినట్లు ఎస్‌ఐ వినయ్ శనివారం తెలిపారు. ఎస్‌ఐ కథనం మేరకు.. ఆంధ్రప్రదేశ్‌లోని బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గం వేటపాలెం గ్రామానికి చెందిన ఉమా గణేశ్ భైంసా నుంచి బోధన్ వరకు జరుగుతున్న జాతీయ రహదారి నిర్మాణ పనులలో సివిల్ ఇంజినీర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. అనూష ప్రాజెక్ట్‌లో కొన్నేళ్లుగా విధులు నిర్వహిస్తున్న గణేశ్, నిర్మల్ జిల్లా బాసరలోని కార్యాలయంలో ఉంటూ విధులకు వెళ్లేవాడు. కోస్లీ శివారులో మొరం తవ్వకాలు జరగడంతో పర్యవేక్షణకు శుక్రవారం సాయంత్రం బైక్‌పై వెళ్లి తిరిగి రాలేదు. ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడని ఎస్‌ఐ వినయ్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మృతదేహాన్ని గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించామన్నారు. మృతుని తండ్రి మల్లేశ్వర్‌రావుకు సమాచారం అందించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

లైంగిక దాడి కేసులో నిందితుడి అరెస్ట్



తెనాలి రూరల్: దివ్యాంగురాలిపై లైంగిక దాడికి పాల్పడి కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్న నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాలిలా ఉన్నాయి. తమిళనాడులోని తిరువన్నామలై జిల్లా వందవాసి మండలం పాదిరి గ్రామానికి చెందిన కొంతమంది 2022లో తెనాలి మండలం అంగలకుదురులో కూలి పనుల కోసం వచ్చి, కొన్ని రోజులు ఇక్కడ నివాసం ఉన్నారు. వీరితో వచ్చిన ఆరు గోపి అప్పట్లో మతిస్థిమితం లేని దివ్యాంగురాలైన 21 ఏళ్ల యువతిపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలి కుటుంబసభ్యులు విషయం తెలుసుకుని పోలీసులను ఆశ్రయించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు. బెయిల్‌పై బయటకు వచ్చిన నిందితుడు గోపి శిక్ష పడుతుందన్న భయంతో కోర్టు వాయిదాలకు రాకుండా తమిళనాడులో ఉంటున్నాడు. పోలీసులు అతడిని తమిళనాడు నుంచి తీసుకువచ్చి గుంటూరు కోర్టులో హాజరుపరచగా, న్యాయమూర్తి 15 రోజులు రిమాండ్ విధించారు. నిందితుడి ఆచూకీ గుర్తించడంలో కీలకంగా వ్యవహరించిన ఎస్‌ఐ డి. శ్రీనివాసరావు, ఏఎస్‌ఐ వెంకటరమణ, సీపీ సుబ్బారెడ్డిని పోలీసు అధికారులు అభినందించారు.

శుభాభినందనలు



రాయల్ కాలేజ్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇంగ్లాండ్ (R.C.S.), లండన్ ఆధ్వర్యంలో జరిగిన స్నాతకోత్సవంలో RCS ప్రెసిడెంట్ మిస్టర్ టిమ్ మిచెల్ చేతుల మీదుగా FRCS మరియు ISTP ఫెలోషిప్‌ను అందుకున్న ప్రముఖ న్యూరో సర్జన్

డా. హేమంత్ ఉప్పుటూరి గారికి

MBBS (Gold Medalist), MS General Surgery,
MCh. Neuro Surgery (CMC Vellore),
FRCS Neuro Surgery (England),
Fellowship in Neuro Oncology (Liverpool, UK),
Fellowship in Complex Spine Surgery (RCS England),
Fellowship in Endoscopic Spine Surgery (Herne, Germany)

మా హృదయపూర్వక శుభాకాంక్షలు

– మేనేజ్‌మెంట్ & స్టాఫ్

అమృత హాస్పిటల్స్ NeuroCure ANJIO CARE SKIN PERFECT

ఓల్డ్‌క్లబ్ రోడ్డు, కొత్తపేట, గుంటూరు-522001. ✆ 90321 51161

NAVAYUGA ADS

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

■ లాంగ్ టర్మ్ కోచింగ్ ఫర్ AP EAPCET-2026 అత్యుత్తమ ఫ్యాకల్టీచే విద్యాబోధన, హాస్టల్ వసతి కలదు. క్రొత్త బ్యాచ్ ప్రారంభ తేది: 17-07-25. శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 7396755801, 7386551911

DISTANCE EDUCATION

■ ఓపెన్ 10th ఇంటర్ మరియు BA, B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA, MCA కోర్సులకు ఉత్తమ శిక్షణ ఇవ్వబడును. సంప్ర: శ్రీ దివ్య ఇనిస్టిట్యూషన్స్, 2/3, అరండల్‌పేట, గుంటూరు. 7396755801, 7386551911

TUTION

■ ఇంటర్ (XI, XII) బోటనీ జువాలజీ IPE, EAPCET, NEETకి లాంగ్ టర్మ్ హోమ్ ట్యూషన్ చెప్పబడును. 9502547748

REAL ESTATE

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్స్ అ/కొన॥ సంప్ర: జనచైతన్య మా ప్రత్యేకత. 7382399977

FLAT FOR SALE

■ గుంటూరు సిటీ, గోరంట్ల అమరావతి రోడ్డు కొత్త గృహము 215 చ॥గ, 2 BHK 2 కార్ పార్కింగ్, గ్రౌండ్, మున్సిపల్ వాటర్, లోన్ 9849510021

■ పొన్నూరు రోడ్డు ఐ పి డి కాలనీ మెయిన్ రోడ్డు ఆనంద్ నిలయం అపార్ట్మెంట్లో ఫుల్ ఫర్నిష్డ్ 2Bhk వెస్ట్ ఫేసింగ్ 1000 ఎస్ ఎఫ్ టి కలిగిన ఫ్లాట్ అమ్మబడును. 9866029854, 6302746458

■ గుంటూరు సిటీ, పట్టాభిపురం NCC Park Square Project గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్మెంట్ నందు 100% వాస్తుతో, అత్యంత నాణ్యతా ప్రమాణాలతో నిర్మించిన 4,607 చ.అ.ల 5 BHK ప్రీమియం ఫుల్లీ ఫర్నిష్డ్ ఫ్లాట్ అమ్మకమునకు కలవు. సంప్ర: 81211 42332

HOUSE FOR SALE

■ తెనాలి మారీసుపేట శివాలయం దగ్గర పడమర దిశగా 69గజాలు G+3 ఇండిపెండెంట్ బిల్డింగ్ (15వేల రెంట్ వచ్చే) అమ్మకం 8328528633

■ తెనాలి ఐతానగర్ గోలివాంక వాటర్ ప్లాంట్ రోడ్ ఉత్తరం ఫేస్ పూర్తి వాస్తు ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం. 9133391224

■ అమరావతిరోడ్డు లాడ్జి సెంటర్ దగ్గర విజయ హాస్పిటల్ వెనుకవైపు దక్షిణం ముఖం 111 గజాల ఇల్లు అమ్మకానికి కలదు. గజం 1,60,000. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 9885480818

■ ఇన్నర్‌రింగ్‌రోడ్డు భాష్యం టైటానిక్ క్యాంపస్ వద్ద 150Sq 3rd ఫ్లోర్ 30/55 North / East కార్నర్ న్యూ హౌస్ 1.55Crs సంప్రదించండి. ఫోన్ నెంబర్: 6281532106, 8074205471

■ డూప్లెక్స్ ఇండిపెండెంట్ హౌసెస్, రెడీటు ఆక్యుపై తూర్పు మరియు పడమర ఫేసింగ్ లలో కలవు. గుంటూరు రోడ్, మాచర్ల. సంప్ర: 97048 52952

PLOT FOR SALE

■ సత్తెనపల్లి మున్సిపల్ పరిధిలో రఘురామ్ నగర్ ప్రక్కన కొత్త బైపాస్ రోడ్ – గుంటూరు రోడ్ మధ్యలో AGKM డిగ్రీ కాలేజ వెనుక, 60అ॥రోడ్ ఫేస్ లో CRDA అప్రూవల్‌తో 150గ॥ నుండి ఓపెన్ ప్లాట్స్ కలవు. సంప్రదించండి.॥ 9866561116

■ గుంటూరు అమీనాబాద్‌లో తూర్పు ముఖంగా 30×40=133 చదరపు గజాల ప్లాట్ కేవలం రూ. 7,98,000/- (40) అడుగుల రోడ్డులో అమ్మకానికి ఉంది. సంప్ర: 73309 16499

■ శ్రీ వల్లభనేని ఎస్టేట్స్: రూ. 1,50,000/-కే 100 గజాలు అద్దంకి దగ్గరలో 10 ఎర్రచందనం మొక్కలతో అమ్మకం. ✆ 81438 82818

■ ఇండస్ట్రియల్ హబ్ దొనకొండ లో 200 చ. గజాల ప్లాటు 4 లక్షల రూపాయలు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయించుకునేవారికి 100 చ. గజాల ప్లాటు పూర్తిగా ఉచితం. 83175 28192

OLD BUILDINGS

■ పాతబిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగలగొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. సంప్ర॥ 9703290782, 9700442419

TO-LET

■ లాడ్జి/హాస్టల్స్ కు అరండల్‌పేట 5/3,పార్క్ వెనుక,శ్రీ సాయి హాస్పిటల్స్ ఎదురు, పాత శ్రీనివాస లాడ్జి, 12 ఫ్లోర్లు 11 రూములు అన్ని సౌకర్యములతో అద్దెకు.సంప్ర: 9490723929

■ గుంటూరు, అరండల్‌పేట 4/1, చాయ్ కార్నర్ ఎదురు స్వర్ణలోక్ కాంప్లెక్స్ గ్రౌండ్ ఫ్లోర్ నందు అన్ని రకాల వ్యాపారములకు అనుకూలమైన షాపు అద్దెకు కలదు. ✆9052076467, 8465901139

SERVICES

BUSINESS OFFER

■ Need Monthly Good Returns ? Good Investment & good Profits & Good Earnings. Sharing 70:30. Safe and Secure. 6301859174

BOREWELLS

■ విజయ బోర్‌వెల్స్: 4-1/2, 6-1/2, 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర॥ 9866222717, 9848183887

HEALTH CARE

■ మీ ఇంట్లో మంచే అధిక బరువు (లావు)తగ్గించు కొండి/ పెంచుకోండి చాలా సులభంగా, సురక్షితంగా శాస్త్రీయంగా మీ శరీరానికి కావలసిన సమతుల్యమైన ఆహారం లభించును. ✆ 90147 56524

OLD AGE HOME

■ సుబ్రహ్మణ్య హోమ్ కేర్ సర్వీసెస్ ఇంటివద్ద వంటవని బెడ్ పేషెంట్స్‌ను చూసుకొనుటకు అనుభవం గల వర్కర్స్ మీ ఇంటి వద్దకే పంపబడును. 9346635365

PEST CONTROL

■ చెదపురుగులు బొద్దింకలు నివారణ 5సం॥ గ్యారంటీ AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ, లాన్సర్ పెస్ట్ కంట్రోల్ పట్నంబజార్, గుంటూరు. 8978672824, 9848131213

WANTED

■ ప్రముఖ ఇంటర్నేషనల్ కొరియర్స్ నందు Pickup and Delivery చేయుటకు టూ వీలర్ కలిగిన బాయ్స్ కావలెను. 7702770222

■ తెనాలిలోని ప్రముఖ జ్యోతి ఫర్నిచర్ మాల్ నందు వర్కర్స్ జెంట్స్ స్టాఫ్ కావలెను. జీతం 8-12వేలు లోకల్ వారికి ప్రాధాన్యత. సం॥ 6281252588

■ డ్రైవర్స్ కావలెను (Day and Night Shifts) ఆటోమేటిక్ మరియు మ్యాన్యువల్ కారు నడిపిన అనుభవం ఉండవలెను. తగిన లైసెన్స్ ఉండాలి ఆకర్షణీయమైన జీతము ఇవ్వబడును. అర్హతను బట్టి PF మరియు ESI సదుపాయం కలదు. పని చేయు స్థలం గుంటూరు. సంప్రదించండి. ఫోన్ నెంబర్ : 9248722282

■ Wanted Local Boys / Girls at jewellery shop in guntur. experience in jewellery sales must. Cell : 9848333267

■ గుంటూరులోని ప్రముఖ బ్రాండెడ్ వాచెస్ షోరూమ్‌లో పనిచేయుటకు సేల్స్ మాన్ M/F కావలెను. అనుభవం గల వారు జీతం 13-15K. 9441665758

■ Wanted B-Pharmacy, D-Pharmacy Candidates to work in a pharmacy in guntur city. PCI registration mandatory. 6300975241

■ కేర్ టేకర్స్, నర్సులు కావలెను. VJAలో ప్రముఖ హోమ్‌కేర్ సర్వీసెస్‌లో ఇంటివద్దనే వుండి పెద్ద వారిని చూసుకొనుటకు అనుభవంగల వర్కర్స్, మంచిజీతం ✆ 99121 15559, 91608 35559

■ గుంటూరు, అద్దంకి సమీపంలో గల కళ్యం టెక్స్ టైల్స్‌లో లేడీగార్డ్స్, సెక్యూరిటీ గార్డ్సు, హెడ్‌గార్డ్సు కావలెను. ఉచిత వసతి సబ్సిడీ భోజన సదుపాయం. ✆ 9848091341, 9346176356

■ పట్నంబజార్‌లోని షాప్‌లో డెలివరి ఇవ్వటానికి 10th క్లాస్ చదివిన గుమస్తాలు కావలెను. గుంటూరు సిటీ లోకల్ వారు మాత్రమే సంప్రదించగలరు. సెల్: 8142842888, 8639348580

■ ప్రముఖ ఫైనాన్షియల్ సర్వీసెస్ గుంటూరు నందు పనిచేయుటకు ఇంటర్ విద్యార్హతతో వివాహిత స్త్రీలకు మార్కెటింగ్ మరియు ఆఫీస్ జాబ్ చేయుటకు పోస్టులు కలవు. ✆ 75694 78729

■ వేదం ఓల్డేజ్ హోమ్ వృద్ధులను సేవ చేయుటకు అనుభవం కలిగిన వర్కర్ వంటమనిషి కావలెను. భార్యాభర్తలు. ✆ 7780791297, 9642791297

■ ఓల్డ్ క్లబ్ రోడ్ అపీల్ డెంటల్‌లో పనిచేయుటకు Chair Side Assistant కావలెను. గుంటూరు లోకల్ వారికి మాత్రమే. సంప్ర॥ 6302243437

■ హైదరాబాద్‌లోని వృద్ధాశ్రమంలో పని చేయుటకు నర్సులు, కేర్ టేకర్లు, ఆడ/మగ/జంట కావలెను. ఫోన్: 9347556162 / 8309615249

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (4లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ఈ పెట్టెలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167663
7075167541

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే రేటు క్లెయిమ్ చేసే వాటితో ఈ వారా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కెనరా బ్యాంక్ Canara Bank Syndicate

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్, సర్కిల్ ఆఫీస్, డి.నెం.54-15-4బి, శ్రీంది అంతస్థు, లక్ష్మి అవెన్యూ, శ్రీనివాస నగర్ బ్యాంక్ కాలనీ, రింగ్ రోడ్డు, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్: 8331011695. ఇ-మెయిల్ : armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 6(2) నిబంధనలతో రూల్ 9(1)తో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడ [illegible] తేది.30.07.2025న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడును [illegible]

ఇ-వేలం తేది & సమయం : తేది.30.07.2025, మ॥12.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసే వరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : 30.07.2025, సా॥ 4.00 గం॥ల లోపు

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/ NEFT ద్వారా తేది: 30.07.2025, సా॥ 4.00 గం.లలోగా పొందుపరిచి జమ చేయాలి.

	ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎమ్ బ్రాంచ్, విజయవాడకు బదిలీ చేయడమైనవి)	తనఖాలో ఉన్న ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లలో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	చంద్రమౌళి నగర్ బ్రాంచ్, గుంటూరు మెస్సర్స్ శ్రీ సాయి దివ్య కాటన్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ కె. శ్రీనివాసులు బకాయి మొత్తం : రూ.595.51 లక్షలు	ఆస్తి: గుంటూరు జిల్లా, నరసరావుపేట రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట సబ్ డిస్ట్రిక్ట్, చిలకలూరిపేట మున్సిపల్ ఏరియా, పురుషోత్తపట్నం గ్రామం డి.నెం.362/1ఏ5 వద్ద ఎ.0.20 సెంట్లు విస్తీర్ణం గల ఖాళీ స్థలం డాక్యుమెంట్ నెం.179/2013, తేది.11.01.2013 ప్రకారం శ్రీ కె. శ్రీనివాసులు గారి పేరున కలదు. హద్దులు : డీడ్ ప్రకారం	రూ. 25.26 లక్షలు	రూ. 2.53 లక్షలు
2	గుంటూరు మెయిన్ బ్రాంచ్ మెస్సర్స్ విజయ భువనేశ్వరి కాటన్ ఫైబర్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీమతి కంచర్ల అరుణ కుమారి. బకాయి మొత్తం : రూ.3415.18 లక్షలు	ఐటమ్ నెం.1: గుంటూరు, బ్రాడీపేట, జెడిసిసి బ్యాంక్ వెనుక వైపు, 2/13వ లైన్, డోర్ నెం.5-14-8/2 వద్ద 97 చ॥గజాల విస్తీర్ణంలో గల నివాస పాత భవనం సేల్ డీడ్ నెం.4945/2013, తేది.12.04.2013 ప్రకారం శ్రీమతి కంచర్ల అరుణ కుమారి, భర్త : శ్రీ కె. శంకరరావు గారి పేరున కలదు. హద్దులు : డీడ్ ప్రకారం. ఐటమ్ నెం.2: గుంటూరు, బ్రాడీపేట, జెడిసిసి బ్యాంక్ వెనుక వైపు, 2/13వ లైన్, డోర్ నెం.5-14-8/2 వద్ద 898 చ॥గజాల విస్తీర్ణంలో గల నివాస పాత భవనం సేల్ డీడ్ నెం.4944/2013, తేది.12.04.2013 ప్రకారం శ్రీమతి కంచర్ల అరుణ కుమారి, భర్త : శ్రీ కె. శంకరరావు గారి పేరున కలదు. హద్దులు : డీడ్ ప్రకారం. ఐటమ్ నెం.3: గుంటూరు, బ్రాడీపేట, జెడిసిసి బ్యాంక్ వెనుక వైపు, 2/13వ లైన్, డోర్ నెం.5-14-8/2 వద్ద 78.33 చ॥గజాల విస్తీర్ణంలో గల నివాస పాత భవనం సేల్ డీడ్ నెం.4943/2013, తేది.12.04.2013 ప్రకారం శ్రీ కె. శంకరరావు, తండ్రి : పెద [illegible] గారి పేరున కలదు. హద్దులు : డీడ్ ప్రకారం. ఐటమ్ నెం.4: గుంటూరు, బ్రాడీపేట, జెడిసిసి బ్యాంక్ వెనుక వైపు, 2/13వ లైన్, డోర్ నెం.5-14-8/2 వద్ద 538 చ॥గజాల విస్తీర్ణంలో గల నివాస పాత భవనం సేల్ డీడ్ నెం.4942/2013, తేది.12.04.2013 ప్రకారం శ్రీ కె. శంకరరావు, తండ్రి : పెద [illegible] గారి పేరున కలదు. హద్దులు : డీడ్ ప్రకారం. గమనిక: మొత్తం విస్తీర్ణం 1431.33 చ॥గజాల స్థలం అందు గల నివాస భవనం. (డాక్యుమెంట్ నెం.4945/2013, 4944/2013, 4943/2013, 4942/2013 ప్రకారం బ్రాడీపేట, జెడిసిసి బ్యాంక్ వెనుక వైపు, 2/13వ లైన్, డోర్ నెం.5-14-8/2 వద్ద కలదు).	రూ. 464.00 లక్షలు	రూ. 46.40 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం : తేది.21.07.2025, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ (www.canarabank.com) లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్ : 8331011695.

బ్యాంకుకు తెలిసిన / తెలియని బకాయిలు / ట్యాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతో పాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్న వాటికి రూ.10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్న వాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ.50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడవారు.

ఇ-వేలం విధానం, నియమ నిబంధనలు కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి : మెస్సర్స్ పిఎస్‌బి అలియన్స్ (baanknet). వెబ్‌పోర్టల్ : "https://baanknet.com/eauction-psb", హెల్ప్ డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848/8160205051. ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది : 05-07-2025 & 08-07-2025, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్